Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
7-12-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 25

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



2లో

# ప్రతిపక్షాలది కనికట్టు ప్రచారం

## వారి ఆర్భాటమంతా సామాజిక మాధ్యమాల్లోనే

ఏడాదిలో సంక్షేమ కార్యక్రమాలకు రూ.61,194 కోట్లు ఖర్చు చేశాం

ఉద్యోగుల జీతాలు, పెన్షన్ కోసం మరో రూ.60 వేల కోట్లు వెచ్చించాం

మా ప్రభుత్వ కార్యక్రమాలన్నీ ప్రజల విజయాలుగానే భావిస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి

## విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే

# యాజమాన్యందే బాధ్యత

## డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు.. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

## ఆరు నెలల్లోనే నిందితులకు శిక్ష పడేలా ఏర్పాట్లు

- పీఈటీల లాగా డ్రగ్స్ గుర్తించేవారిని నియమించాలి
- ఠాణాల్లో డాబు, దర్పం ప్రదర్శిస్తే లోపలేసెయ్యండి
- ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకే.. నేరగాళ్లకు కాదు
- హోం గార్డుల రోజువారీ వేతనం వెయ్యికి పెంపు
- ప్రమాదంలో చనిపోతే కుటుంబానికి రూ.5 లక్షలు
- ట్రాన్స్‌జెండర్లకు ఇందిరమ్మ ఇల్లు: సీఎం రేవంత్ రెడ్డి
- 2వేల మందితో ఎస్డీఆర్ఎఫ్.. వాహనాల ప్రారంభం



హైదరాబాద్: "డ్రగ్స్, గంజాయి కేసుల్లో శిక్షల శాతం తక్కువగా ఉంది. సదరు కేసులు కూడా నాలుగైదేళ్ల విచారణ తర్వాత న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. ఇకపై అలా కుదరదు. డ్రగ్స్, సైబర్ నేరాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. 6 నెలల్లో నిందితులకు శిక్షలు పడేలా వీటి ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించాం. అంతేనా..



2లో

## సర్కారును ఎలా ఎదుర్కొందాం?

రేపు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష భేటీ



## మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్‌కు 50 రోజులు

ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా.. 75% వినతుల పరిష్కారం

2లో



## గంటకు 1,100 కిలోమీటర్ల వేగం!

భారత్‌లో హైపర్‌లూప్ ఏర్పాటు దిశగా కీలక అడుగు

410 మీటర్ల టెస్ట్ ట్రాక్ పూర్తి చేసిన ఐఐటీ మద్రాస్

ముంబై %-% పుణె మధ్య తొలి దశ హైపర్‌లూప్ నిర్మాణం



2లో

# మళ్లీ రైతాంగం భగ్గు

## శంభు నుంచి ఢిల్లీకి 101 మంది రైతుల పాదయాత్ర

బారికేడ్లు పెట్టి ఆపేసిన పోలీసులు

వాటిని తొలగించి ముందుకు సాగేందుకు అన్నదాతల యత్నం

అడ్డుకున్న పోలీసులు.. బాష్పవాయువు ప్రయోగం.. ఆరుగురు రైతులకు గాయాలు

## నేడు నల్లగొండ జిల్లాలో

# సీఎం పర్యటన

నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, పొన్నం తదితరులు

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

సాయంత్రం నల్లగొండలోని ఎన్ఎల్‌బీసీలో బహిరంగ సభ



2లో



# కేసీఆర్‌పై అక్కసుతోనే అంబేద్కర్‌కు అవమానం

రేవంత్ కుసంస్కారంతోనే విగ్రహ దిగ్బంధం: కేటీఆర్

నివాళులర్పించే తీరిక కూడా రేవంత్‌రెడ్డికి లేదా?

ఏడాదైనా 'అంబేద్కర్ హస్తం' తెస్తలేరెందుకు?

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు ఎందుకు నిలిపివేశారు?

ప్రశ్నించినవారిని అణచివేయడమే ప్రజాపాలనా?

# కేసీఆర్‌పై అక్కసుతోనే అంబేద్కర్‌కు అవమానం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని ప్రసాదించిన అంబేద్కర్‌ను నాటి నుంచి నేటి వరకు అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్‌పై అక్కసుతోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్‌లోని మహానుభావుడి 125 అడుగుల విగ్రహాన్ని నిర్లక్ష్యం చేస్తున్నదని, వర్ధంతి నాడు దండ వేయడం కాదు కదా..? కనీసం శుభ్రం కూడా చేయకుండా వదిలేసి కుసంస్కారాన్ని చాటుకున్నదని నిప్పులు చెరిగారు. బోధించు, సమీకరించు, పోరాడు అని చెప్పిన అంబేద్కర్ మార్గంలో కేసీఆర్ సబ్బండ జనులను ఏకంచేసి ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణను సాధించి పదేండ్లలో అన్నింటా ముందుంచారని, హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తుతో బాబాసాహెబ్ మహా విగ్రహాన్ని నిర్మించి ఆయన మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ సమక్షంలో ఆవిష్కరించారని గుర్తుచేశారు.తెలంగాణ పాలనా సౌధం సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరుపెట్టి సమున్నతంగా గౌరవించారని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాస్తూ పాలనసాగిస్తున్నదని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ వాణీదేవి, పార్టీ ముఖ్యులతో కలిసి బాబా సాహెబ్ చిత్రపటం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్‌పై, బీఆర్ఎస్‌పై కోపంతోనే సీఎం రేవంత్‌రెడ్డి అంబేద్కర్ జయంతి, వర్ధంతి, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అతి ఎత్తయిన అంబేద్కర్ విగ్రహం వద్ద ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలేదని చెప్పా రు. అక్కడికి వెళ్లి శుభ్రం చేసి నివాళులర్పిద్దామనుకున్న తమపై నిర్బంధం విధించి అడ్డుకుంటుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితబంధుకు బదులు అభయహస్తం స్కీం తెస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రేవంత్‌రెడ్డి, ఏడాదైనా ఎందుకు తేలేదని కేటీఆర్ నిలదీశారు. విద్యతోనే వికాసం వస్తుందని నమ్మి కేసీఆర్ ప్రభు త్వం అంబేద్కర్ ఓవర్సీస్ స్కీం తెచ్చి ఏడువేల మం ది దళితబిడ్డల విదేశీ చదువులకు బాటలు వేసిందని గుర్తుచేశారు. కానీ వారికి రెండో విడుత స్కాలర్‌షిప్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తున్నదని ధ్వజమెత్తారు. వారు విదేశాల్లో అల్లాడుతుంటే పట్టించుకోని సర్కారు, దళితబంధు అడిగిన వారిపై కేసులు పెడుతున్నదని దుయ్యబట్టారు. 'ఇదేనా అంబేద్కర్‌కు ఈ సర్కారు ఇచ్చే నివాళి? ఇదేనా దళితులపై మీకున్న ప్రేమ?' అని నిలదీశారు.

**మేం ఎవరెస్ట్ ఎక్కిస్తే మీరు పాడెక్కిస్తున్నరు**

నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యనందించే కేసీఆర్ వెయ్యి గురుకులాలను స్థాపించారని, నాడు వారిని ఎవరెస్ట్ శిఖరం ఎక్కిస్తే, నేడు రేవంత్ ప్రభు త్వం పాడెనెక్కిస్తున్నదని కేటీఆర్ నిప్పులుచెరిగారు. 12 నెలల్లో 48 మంది గురుకుల విద్యార్థుల మరణమే ఇందుకు నిదర్శమని చెప్పారు. 'దళిత పిల్లలు విద్యనభ్యసిస్తున్న గురుకులాలను నిర్లక్ష్యం చేయడమే మీరు అంబేద్కర్‌కు ఇచ్చే నివాళా?' అంటూ ప్రశ్నించారు. గురుకులాల స్థితిగతులను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్వీ గురుకుల బా టను ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకోవడం, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, విద్యార్థినేతలపై కేసులు పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రె స్ ప్రభుత్వ దోపిడీని ప్రశ్నించినందుకే బీఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి 12 గంటల పాటు నిర్బంధించిందని దుయ్యబట్టారు.

**నెలరోజులు అసెంబ్లీ నిర్వహించాలి**

చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్‌కు నమ్మకముంటే వచ్చే అసెంబ్లీ సమావేశాలను నెలరోజులు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటన మొదలుకొని రైతుల ఆత్మహత్యలు, 420 హామీల వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షోభం ఇలా ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. 'రేవంత్‌రెడ్డీ..మా పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌పై కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి పదవికి గౌరవం కూడా ఇవ్వబోం' అంటూ తేల్చిచెప్పారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ తరహాలో ఆయనకు ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధిచెప్తామని హెచ్చరించారు.

# ప్రతిపక్షాలది కనికట్టు ప్రచారం

హైదరాబాద్: రాష్ట్రంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ప్రతిపక్ష పార్టీలు కనికట్టు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క వ్యాఖ్యానించారు. వారి ఆర్భాటమంతా సామాజిక మాధ్యమాల్లోనే కనిపిస్తుందని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేశారని, వారు చేసిన అప్పులకు ఇప్పుడున్న ప్రభుత్వం వడ్డీలు కట్టాల్సివస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటై ఏడాది కాలం కావొస్తున్న నేపథ్యంలో ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల పురోగతిపై శుక్రవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.64,516 కోట్లు వడ్డీ, రీపేమెంట్ల కింద చెల్లింపులు చేశామన్నారు. రాష్ట్రంలోని 3.69 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు, 2.88 లక్షల మంది పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఏడాది కాలంలో ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ కోసం రూ.60 వేల కోట్లు వెచ్చించామన్నారు. ఇప్పటి వరకు వివిధ పథకాల కింద రూ.61,194 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ నిరుద్యోగులను నట్టేట ముంచిందని, కానీ ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలో దాదాపు 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు.

**రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది...**

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగు తోందని భట్టి విక్రమార్క చెప్పారు. రానున్న పదే ళ్లలో ప్రస్తుతం కంటే రెట్టింపు డిమాండ్ ఉంటుంద ని, ఫ్యూచర్‌సిటీ, రీజినల్ రింగురోడ్డు చుట్టూ పరిశ్ర మలు, పారిశ్రామిక పార్కులతో డిమాండ్ పెరుగుతుందని వివరించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు పర్యావరణ అనుమతులు తీసుకురాకుండా గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని, ఆ తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి అన్నిరకాల అనుమతులు తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రానికి దశాదిశా నిర్దేశించే విధంగా 2047 నాటికి కావాల్సిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రణాళికా విభాగం తయారు చేస్తోందన్నారు.ప్రజాపాలన ద్వారా వారం రోజులుగా గ్రామసభలు పెట్టి తీసుకున్న 1.28 కోట్ల దరఖాస్తులను డిజిటలైజ్ చేశామని, ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి, రాయితీ సిలిండర్ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రజాపాలన డిజిటలైజేషన్ నుంచి సమాచారం తీసుకున్నామని చెప్పారు. ప్రణాళిక శాఖ ద్వారా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా 1.11 కోట్ల ఇళ్లను సర్వే చేశామని, ఈ సమాచారాన్ని కంప్యూటరీకరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

# మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్‌కు 50 రోజులు

**ప్రజా సమస్యల పరిష్కారమే అజెండా.. 75% వినతుల పరిష్కారం**

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక అజెండాగా మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్' శుక్రవారంతో 50 రోజులు పూర్తిచేసుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక మొదట తన నియోజకవర్గం మంగళగిరిలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన లోకేశ్.. క్రమంగా ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివస్తున్న బాధితుల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించేందుకు ఉదయం 8గంటలకే ప్రజాదర్బారుకు హాజరవుతున్నారు. అర్జీదారులను నేరుగా కలిసి, ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, వారి గోడు వింటూ, వినతులు స్వీకరిస్తున్నారు. సోషల్‌మీడియా ద్వారా వచ్చే విజ్ఞప్తులనూ పరిశీలించి, పరిష్కార మార్గాలు చూపుతున్నారు. గడచిన 50రోజుల్లో 5,810 విజ్ఞప్తులు అందగా, 4,400(75శ) అర్జీలను పరిష్కరించారు. 1,410 పరిశీలన దశలో ఉన్నాయి. భూ వివాదాలకు సంబంధించి, 1,588 విజ్ఞప్తులు అందగా, 1,770 పరిష్కరించారు. హోంశాఖకు చెందిన 1,276 వినతులు రాగా, 1,158 పరిష్కరించారు. ఉద్యోగాల కోసం 800 దరఖాస్తులు అందగా, అర్హతలను బట్టి 347మందికి త్వరలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విషయాన్ని పరిశీలిస్తున్నారు. పింఛన్ల కోసం 350 అర్జీలు అందగా, త్వరలో పరిష్కారం చూపనున్నట్లు మంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

# సర్కారును ఎలా ఎదుర్కొందాం?

హైదరాబాద్: అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బీఆర్ఎస్ శాసనసభాపక్షం కీలక భేటీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఈ నెల 8న (ఆదివారం) మధ్యాహ్నం ఒంటి గంటకు జరిగే ఈ భేటీకి రావాల్సిందిగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కొందరు ముఖ్య నేతలను ఆహ్వానించనున్నారు. అసెంబ్లీ ఉభయ సభల్లో లేవనెత్తాల్సిన అంశాలపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత హాజరుకావాలంటూ సీఎం రేవంత్ చేస్తున్న వ్యాఖ్యలపై ఈ భేటీ సందర్భంగా కేసీఆర్ తన మనోగతాన్ని వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. 9న జరిగే శాసనసభ బీఏసీ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించే ఎజెండాలోని అంశాలను బట్టి కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యేదీ, లేనిదీ స్పష్టత వస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తమ గొంతునొక్కారని బీఆర్ఎస్ ఆరోపించింది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనూ అదే రకమైన పరిస్థితి తలెత్తితే ఎలా ఎదుర్కోవాలన్న వ్యూహంపైనా బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది.

# గంటకు 1,100 కిలోమీటర్ల వేగం!

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 6: భారతదేశ రవాణా వ్యవస్థలో సరికొత్త శకం మొదలుకాబోతున్నది. విమాన వేగంతో పోటీపడి ప్రయాణించే హైపర్‌లూప్ వ్యవస్థ ఏర్పాటు దిశగా కీలక ముందడుగు పడింది. చెన్నై సమీపంలో 410 మీటర్ల హైపర్‌లూప్ టెస్ట్ ట్రాక్ పూర్తయ్యింది. ఇందుకు సంబంధించిన వీడియోను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఐఐటీ మద్రాస్, రైల్వే శాఖ కలిసి ఈ ట్రాక్‌ను నిర్మించాయి. అధునాతన హైపర్‌లూప్ సాంకేతికతను దేశంలో అభివృద్ధి చేసేందుకు ఐఐటీ మద్రాస్‌లో 'ఆవిష్కార్' పేరుతో 76 మంది విద్యార్థులతో కూడిన ప్రత్యేక బృందం, ఐఐటీ మద్రాస్‌లోనే స్థాపించిన 'టూటర్' అనే స్టార్టప్ పని చేస్తున్నాయి. టెస్ట్ ట్రాక్ పూర్తి కావడంతో ఈ సాంకేతికతను పరీక్షించడం కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. హైపర్‌లూప్ పాడ్‌లు మధ్యలో ఎలాంటి స్టాప్‌లు లేకుండా ఆరంభ స్టేషన్ నుంచి గమ్యస్థానానికి ప్రయాణిస్తాయి. అందుకే వీటిని ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్ట్‌గా ఏర్పాటుచేసేందుకు అంతర్జాతీయంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన దేశంలో ముంబై-పుణె కారిడార్‌లో మొదటి హైపర్‌లూప్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. రోడ్డు ప్రయాణానికి మూడు గంటలు పట్టే ఈ రెండు స్టేషన్ల మధ్య హైపర్‌లూప్‌లో 25 నిమిషాల్లోనే చేరుకోవచ్చు.

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యందే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)



న్యాయ వ్యవస్థ, న్యాయవాదులకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాల్సి ఉంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పీఈటీ తరహాలో విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలను గుర్తించే వారిని కచ్చితంగా నియమించుకోవాలన్నారు. విద్యా సంస్థల్లో మత్తు పదార్థాలు పట్టుబడితే యాజమాన్యాల్ని బాధ్యుల్ని చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నెక్లెస్ రోడ్డులోని హెచ్ఎండీఏ గ్రౌండ్‌లో హోంశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగుతోందని, ఆరు గ్యారెంటీలతోపాటు ఏడో గ్యారెంటీగా 4 కోట్ల ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చే బాధ్యత తమదని చెప్పారు.నాడు పోలీసలు రాజకీయ ఒత్తిళ్లు, ఆదేశాల మేరకే పని చేశారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాది కాలంలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పైరవీలకు తావు లేకుండా సమర్థతను బట్టి వారికి తగు హోదా కల్పించామని చెప్పారు. పైరవీలకు ఆస్కారం లేకుండా పాలనను దృష్టిలో ఉంచుకుని నియామకాలు చేశామన్నారు. "నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఒకప్పుడు, హత్యలు, రేప్‌లు, ఆర్థిక నేరాలు ఉండేవి. ఇప్పుడు సైబర్, డ్రగ్స్ నేరగాళ్లు కనిపిస్తున్నారు. వీరిని కట్టడి చేసేందుకు కఠినంగా వ్యవహరించాలి. అలాగే, ఇప్పుడు బీటెక్, ఎంటెక్, పీజీ, పీహెచ్‌డీలు చేసిన వారు కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరుతున్నారు. ఆక్టోపస్, గ్రేహౌండ్స్, ఏసీబీ, సీఐడీ తరహాలో వీరిలో కొందరికి డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వండి" అని సూచించారు. సైబర్ నేరాల్లో గత ఏడాది రూ.12 కోట్లు రికవరీ చేస్తే ఈ ఏడాది రూ.100 కోట్లు చేశారని తెలిపారు. ప్రమాదకర సింథటిక్ డ్రగ్స్ తెలంగాణను పట్టిపీడిస్తున్నాయని, అందుకే టీజీ న్యాబ్ ఏర్పాటు చేశామని, వందలాది మంది సిబ్బందిని కేటాయించామని, దాంతో, మత్తు పదార్థాలు విక్రయించే వారు రాష్ట్రంలోకి రావాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ వ్యసనం కాలేజీల్లోనే కాకుండా స్కూళ్లకూ పాకిందని, పిల్లలు మత్తుకు బానిసలైతే అభివృద్ధికి భంగం కలుగుతుందని, దీనిపై విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

**దాబు, దర్పం ప్రదర్శిస్తే లోపలెయ్యండి**

పోలీస్ స్టేషన్లకు వచ్చి దాబు, దర్పం ప్రదర్శించే వారిని నిర్దాక్షిణ్యంగా లోపలెయ్యాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించారు. "పోలీసులు బాధితుల పట్ల గౌరవంగా, మర్యాదగా వ్యవహరించాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే క్రిమినల్స్‌తో ఫ్రెండ్లీగా ఉండమని కాదు. బాధితులకు, అన్యాయం జరిగిన వారు స్టేషన్‌కు వచ్చినప్పుడు వారికి న్యాయం చేసే విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి. కబ్జాకోరులు, హంతకులు, ఆర్థిక నేరగాళ్లతో ఫ్రెండ్లీగా ఉండమని కాదు" అని స్పష్టం చేశారు. కొందరు పోలీసుల తీరుతో అందరూ విమర్శలు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొందని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజా ప్రతినిధి కూడా మర్యాదగా వ్యవహరించాలని, వాళ్లు అమర్యాదగా వ్యవహరించినప్పుడు మీరు మర్యాదగా ఉంటే కొన్ని సందర్భాల్లో చేతగానితనంగా సమాజానికి సందేశం ఇచ్చినట్లు అవుతుందని చెప్పారు. నేరగాళ్లు ఎంతవారైనా.. రాజకీయ నాయకులైనా హోదాతో సంబంధం లేకుండా లోపలెయ్యాలని నిర్దేశించారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా తీసుకున్నామని, భవిష్యత్తులో వారికి మరిన్ని అవకాశాలు పెంచుతామని, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పలువురు ట్రాన్స్‌జెండర్లకు సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.

# మళ్లీ రైతాంగం భగ్గు

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు కేంద్రం చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌తో రైతన్న మరోసారి గర్జించాడు. పంజాబ్-హరియాణా సరిహద్దులోని శంభు శిబిరం నుంచి రైతులు శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీ దిశగా పాదయాత్ర (జాతా) ప్రారంభించారు. కొంతదూరం సాగగానే హరియాణా పోలీసులు అడ్డుకున్నారు. అయినా రైతులు అడుగు ముందుకేశారు. దీంతో పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ఎనిమిది మంది రైతులు గాయపడ్డారు. దరిమిలా పాదయాత్రను శుక్రవారం ఒక్కరోజు నిలిపివేస్తున్నట్లు రైతు సంఘాల నేతలు ప్రకటించారు. అంతకుముందు ఉదయం 101 మంది రైతులు తమ సంఘాల జెండాలను చేతబట్టి 'చలో ఢిల్లీ' పాదయాత్ర మొదలుపెట్టారు. అయితే పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించి.. బారికేడ్లు, ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. 'సత్నాం వాహెగురూ' అని నినదిస్తూ రైతులు ముందుకు కదిలారు. బారికేడ్లను వారిలో కొందరు తొలగించారు. ఇనుప వలను గగ్గర్ నదిపై నిర్మించిన వంతెనపైకి విసిరేశారు. అయితే తొలి అంచె వరకే వారు ముందుకెళ్లగలిగారు. ఆ తర్వాత వారు అడుగు కూడా వేయకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఓ రైతు సాహసంతో పోలీసు బలగాలు ఏర్పాటుచేసుకున్న తాత్కాలిక షెడ్‌పైకి ఎక్కాడు. టియర్ గ్యాస్ గోళాల ప్రయోగంతో పొగ సోకకుండా చాలా మంది రైతులు గోనె సంచులను కళ్లు, నోటికి అడ్డుపెట్టుకుని అటూ ఇటూ పరుగులు తీశారు. పోలీసులు నీటి ఫిరంగి వాహనాలను కూడా మోహరించారు. అంబాలా జిల్లా అంతటా నిషేధాజ్ఞలు విధించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేశారు. యాత్ర సాగే తొమ్మిది గ్రామాల్లో మొబైల్ ఇంటర్నెట్, ఎస్ఎంఎస్ సేవలను నిలిపివేశారు. దీంతో శుక్రవారం యాత్రను సస్పెండ్ చేస్తున్నట్లు రైతు సంఘం నేత సర్వన్‌సింగ్ పంధేర్ ప్రకటించారు. గాయపడిన ఆరుగురు రైతులను ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా సమావేశమై తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తాయన్నారు. ట్రాక్టర్‌ట్రాలీలను తీసుకురాకుండా యాత్ర చేపడితే తమకు అభ్యంతరం లేదని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు చెందిన బీజేపీ నేతలు ప్రకటించారని.. ఇప్పుడు పాదయాత్రను కూడా అడ్డుకున్నారని ఆక్షేపించారు. ఇంకోవైపు.. ఖనౌరీ వద్ద చేపట్టిన తన ఆమరణ దీక్షను సంయుక్త కిసాన్ మోర్చా నేత జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ శుక్రవారం కూడా కొనసాగించారు. కనీస మద్దతు ధరకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలని.. రైతు రుణాలను మాఫీ చేయాలని.. రైతులకు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని.. అన్నదాతలపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని.. కరెంటు చార్జీలు పెంచకూడదని.. 2013 భూసేకరణ చట్టాన్ని పునరుద్ధరించాలని.. 2020-21లో ఉవ్వెత్తున జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించాలని.. యూపీలోని లఖీంపూర్ ఖేరీలో 2021లో చోటుచేసుకున్న హింసాకాండ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి రైతులు శంభు, ఖనౌరీ వద్ద మకాం వేసి ఉద్యమిస్తున్నారు. ఫిబ్రవరి 18న కేంద్రప్రభుత్వ ప్రతినిధులు వారితో చర్చలు జరిపారు.

# నేడు నల్లగొండ జిల్లాలో సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నల్లగొండ: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు శంకుస్థా పన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలలో దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మంజూరు చేసిన ఉదయసముద్రం ఎత్తిపోతల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టులో భాగంగా అప్రోచ్ కెనాల్, టన్నెల్, సర్జ్‌పూల్, పంప్‌హౌస్, మోటార్ల ట్రయల్ రన్, రిజర్వాయర్ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో రిజర్వాయర్‌లోకి నీటి ఎత్తిపోతకు సంబంధించిన పైలాన్‌ను రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. నల్లగొండ నియోజక వర్గంలో చేపట్టబోయే మరో మూడు ఎత్తిపోతల పథకాలకు అక్కడే సీఎం శంకుస్థాపన చేస్తారు. అనంతరం దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మించిన 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో పూర్తయిన యూనిట్ %-%2ను ప్రారంభి స్తారు. సాయంత్రం నల్లగొండ పట్టణం ఎస్ఎల్ బీసీలో మెడికల్ కాలేజీ భవనాన్ని ప్రారంభిస్తారు. అదే విధంగా నర్సింగ్ కాలేజీ, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతోపాటు పట్టణంలో చేపట్టబో యే పలు అభివృద్ధి పనులకు సీఎం అక్కడే శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ఎస్ఎల్‌బీసీ గ్రౌండ్‌లో నిర్వహించే బహి రంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు.

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు**

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పా ట్లను శుక్రవారం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్ పరిశీలించి, అధికా రులతో సమీక్షించారు. దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటును ఉత్తమ్, తుమ్మల, పొన్నం సందర్శించారు. నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల వద్ద ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న పైలాన్ ను, రిజర్వాయర్‌ను మంత్రులు ఉత్తమ్, కోమటి రెడ్డి, పొన్నం పరిశీలించారు. నల్లగొండలోని మెడిక ల్ కళాశాలను, సభా ప్రాంగణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు పార్టీలకతీతంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

# అప్పులున్నా.. సంక్షేమాన్ని ఆపలేం..!





**ఏడాదిలో సంక్షేమానికి రూ.61వేల కోట్ల ఖర్చు...!**

**బీఆర్ఎస్ పదేళ్ల పాలనతో ఆర్థిక సంక్షోభం...!**

**బీఆర్ఎస్ అప్పులు కాంగ్రెస్ కడుతున్నందుకే పథకాల అమలులో జాప్యం..!**

**వచ్చే మార్చి నాటికి ప్రతి ఇంటికి పథకాలు...!**

**తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్...!**

**తాండూరులో ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు..!**

**మాతా శిశు ఆసుపత్రిలో ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ప్రారంభం..!**

**మహిళ సంఘాలకు రూ.23 కోట్ల రుణాల చెక్కు అందజేత..**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వానికి అప్పులు ఉన్నా ప్రజల కోసం సంక్షేమాన్ని ఆపకుండా ముందకు సాగుతుందని తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. శుక్రవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలంగాణ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డితో కలిసి విజయోత్సవాలలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాండూరు పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో ఇందిరా మహిళ శక్తి ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ప్రారంభించారు. అదేవిధంగా కోడంగల్ రోడ్డు మార్గంలోని ఎస్వీఆర్ ఫం క్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పలు మహిళలు ఏర్పాటు చేసిన పలు ప్రదర్శనలను తిలకించారు. రాష్ట్ర ప్రభుత్వం తాండూరు పట్టణంలోని 35 మహిళ సంఘాలకు మంజూరు చేసిన రూ. 23.92 కోట్ల రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రసంగిస్తూ మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వానికి అందజేస్తే పదేళ్లు రాష్ట్ర వనరులను కొల్లగొట్టిందని విమర్శించారు. రెండు సార్లు అవకాశం ఇస్తే కుటుంబ పాలనతో 7లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత బీఆర్ఎస్ చేసిన అప్పులకు వేల కోట్లు అప్పులు కడుతుందన్నారు. బీఆర్ఎస్ చేసిన ఆర్థిక సంక్షోభం వల్ల కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలలో ఆలస్యం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఫించన్లు, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం. గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, రైతురుణమాఫీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమం. విద్యారంగ అభివృద్ధికి ఏడాది పాలనలో రూ.61 వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. రైతురుణమాఫీ కాని రైతులకు రుణమాఫీతో పాటు రైతు భరోసాపై వారంలోపు ప్రకటన వచ్చే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం నోటీఫికేషన్లు ఇచ్చి చేతుల దులుపుకుంటే కాంగ్రెస్ ఏడాదిలో 55వేల 140 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద రూ. 890 కోట్లు మంజూరు చేసిందన్నారు. గత ప్రభుత్వ ప్రభుత్వం చేసిన ఆర్థిక సంక్షోభంను తట్టుకుంటూ సంక్షేమాన్ని ఆపకుండా అమలు చెస్తుందని అన్నారు. వచ్చే యేడాది మార్చి నాటికి ఇంటింటికి ఆరు గ్యారెంటీలు అమలు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మహిళ శక్తి ద్వారా మహిళ సంఘాల్లోకి మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం సంకల్పించి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సీఎం, స్పీకర్ సహాకారంతో నిధులు మంజూరు కావడం జరుగుతుందన్నారు. తాండూరు, పరిగి, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం, స్పీకర్ స హాకారంతో జిల్లా అభివృద్ధికి సహాకారం అందిస్తామన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేసిందన్నారు. తాండూరు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, కొట్ పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, నాయకులు అబ్దుల్ రవూఫ్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, బోయరవి, బొంబీనా, భీంసింగ్, కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, తహసీల్దార్ తారాసింగ్, ఆర్పీలు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆర్‌కే సర్కిల్ వద్ద నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొన్న కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆర్‌కే సర్కిల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిధిగా హజరైయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ బషీర్, శ్రావణ్‌కుమార్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో అంబేద్కర్ వర్ధంతి



**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వట్టినాగులపల్లి అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విష్ణువర్ధన్, బక్కని సాయి అంబేద్కర్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**శంషాబాద్ మండలానికి చెందిన టిఆర్ఎస్ యూత్ నాయకుడు సురేష్ ముదిరాజ్ తమ్ముడు అశోక్ ముదిరాజ్ వివాహానికి.**

బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి ఫోటోల్లో కార్తీక్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు..

క్రైమ్ మిర్రర్ శంషాబాద్

## దాత్రి కాలనీలో నాణ్యతతో రోడ్డు పనులు పూర్తి చేయాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్**

**గండిపేట్(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం 18వ డివిజన్‌లోని దాత్రి కాలనీలో రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు కట్టింగ్ విషయంలో కానీ మ్యాన్ హెూల్స్ హైట్ లేపడంలో కానీ ఎక్కడ కాంప్రమైజ్ కావద్దని కాంట్రాక్టర్‌కు సూచించారు. నాణ్యతతో కూడిన పనులను నిర్వహించి ప్రజలకు నాలుగు కాలాల పాటు అభివృద్ధి పనులు ఉపయోగపడేలా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఆర్ఎంపి పిఎంపీల ఆధ్వర్యంలో మనో వికాస్ పాఠశాలలో పండ్ల పంపిణీ

**మందమర్రి టౌన్ డిసెంబర్ 06 క్రైమ్ మిర్రర్:** అంబేద్కర్ 63వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాలలోని శుక్రవారం విద్యార్థులకు మందమర్రి పట్టణ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్.ఎం.పి పి.ఎం.పి ల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్ఎంపి పిఎంపి ప్రధాన కార్యదర్శి గాజుల శంకర్ మాట్లాడుతూ భారతరాజ్యాంగాన్ని రూపొందించి కమిటీకి అధ్యక్షత వహించిన ఒక భారతీయ ఆర్థికవేత్త, న్యాయవేత్త, సంఘ సంస్కర్త రాజకీయ నాయకుడు అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ కొనసాగిద్దామని పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అయిల్ల లక్ష్మణ్, ఎండి మతిన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘనంగా నివాళులర్పించిన అఖిలపక్ష నాయకులు

## అంబేద్కర్ ఆశయాలను సాధించాలంటూ కొవ్వొత్తులతో భారీ ర్యాలీ



**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని గుర్రంపోడ్ రోడ్డు నుండి ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ, అంబేద్కర్ ఆశయాలను సాధించాలి. భారత రాజ్యాంగ వర్ధిల్లాలి. అంటూ పలు నినాదాలు చేసుకుంటూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా చేరుకొని యువకులు, అఖిలపక్ష నాయకులు, యువ సంఘాలు, అధికారులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు నిర్విరామంగా రచించారు. అంబేద్కర్ అంటే ఒక ఆయుధం, ప్రపంచానికి ఒక దిక్సూచి అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ, ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన అమూల్యమైన ప్రతిఫలం ప్రతి ఒక్కరు పొందాలన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవాలని తెలిపారు.



## తోగరి ప్రభాకర్ కి న్యాయవాదుల ఘన సన్మానం

**మంచిర్యాల ప్రతినిది(క్రైమ్ మిర్రర్):** కమ్యూనిటీ హెల్త్ అఫిసర్ గా పదవి విరమణ చేసిన సందర్భంగా లక్షెట్టిపెట్ వచ్చిన సంధర్భంగా న్యాయవాది మ్యాదరి ఫాల్సన్, కార్యాలయంలో రెడ్డిమల్ల ప్రకాశం తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఫాల్సన్ మాట్లాడుతు తోగరి సుధాకర్ వృత్తినే దైవంగా భావించి ఎంతో మందికి సేవ చేసాడు అని కొనియాడారు. యూనియన్ నాయకునిగా కూడా ఉద్యోగుల సమస్యలపై ఎన్నో పోరాటలు చేసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారని అన్నారు. వారు ఎల్లప్పుడూ ఆయారారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## గడపూర్ లో ఘనంగా అంబెడ్కర్ వర్ధంతి



**మంచిర్యాలప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లాహజిపూర్మండలంలోకి గడపూర్ లో నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా,, భీమ్ రావు అంబెడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం గడపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మెడపట్ల మల్లేష్ మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ కి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ద్యేయంగా రాజ్యాంగ రచన చేసిన ప్రపంచ మేధావిఅంబెడ్కర్అన్నారు. ప్రపంచంలఏ దేశంలో లేని విధంగాకుల,మత,ప్రాంత,లింగ,భాష,రంగు,రూపం అనే భేదాలు లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 12 నుండి 35 వరకు దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కలిగే విధంగా రూపకల్పన చేసిన గొప్ప మేధావి అన్నారు. అలాగే ఇప్పుడున్న సమాజంలో స్త్రీలు స్వేచ్ఛగా వారి హక్కులను పొందుతున్నారంటే ఆయన చేసిన కృషి ఫలితంగానే అని కొనియాడారు. ఆయన భారత దేశంలో జన్మించడం భారతీయులకు గొప్ప వరం అన్నారు. అయన దూర దృష్టతో అలుపెరగని మేధా సంపతితో తన కలాన్నే ఆయుధంగా మార్చుకొని తన కుటుంబాన్ని సైతం పక్కన పెట్టి అనగారిన ప్రజలతో పాటుగా దేశంలోని ప్రజలందరి అభ్యున్నతకై కృషి చేసిన గొప్ప మేధావని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి జాలే రాజలింగు,మాజీ ఉప సర్పంచ్ బేర వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డాక్టర్ ఉన్నిషా కు వినతిపత్రం అందజేసిన ఆశాలు

### ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18000 నిర్ణయించాలి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం రూ.18,000/-లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈ ఎస్ఐ. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ ఇస్రాత్ ఉన్నిసాకు వినతిపత్రం అందజేశారు.నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్లో శుక్రవారం ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ప్రభుత్వ వైద్యాధికారులు ఇస్రత్ ఉన్నీషా, భవానిసాగర్ లకు ఆశ వర్కర్ల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ఆశా యూనియన్(సి.ఐ.టి.యు) జిల్లా ఉపాధ్యక్షురాలు దేపావత్ కవిత, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 15 రోజుల సమ్మె హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టో లో పొందుపర్చిన హామీలు, ఫిబ్రవరి 9 న జూలై 30 న ఆరోగ్య శాఖ కమీషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాల కు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు చెల్లించాలి. ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని. ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు నిర్ణయించాలి. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని, ఆశాలకు 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ %ఎ%సెలవులు ఇవ్వాలని, ఏ ఎన్ ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు, ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలని, గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలి. ఆశాలకు పూనమ్ క్లాత్ తో కూడిన క్వాలిటీ యూనిఫామ్ ఎండాకాలంలో కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని, ఆశాలు చేస్తున్న పారితోషికం లేని పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. 2021 జూలై నుండి డిశెంబర్ వరకు 6 నెలల సిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి. 2022, 2023, 2024 సం?ల లెప్రసీ సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని. 2024 మార్చి 3-5 వరకు 3 రోజుల పల్స్ పోలియో డబ్బులు చెల్లించాలి.జిల్లా అధికారులు ఆశాలతో స్పూటమ్ డబ్బాలను మోపించకూడదని పైనుండి నిర్దిష్టమైన సర్క్యులర్ జారీ చేయాలని, ఇప్పటి వరకు ఆసుపత్రుల్లో వెంటనే ఆశాల కు విశ్రాంతి గదులను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కార్యదర్శులు కోరే లలిత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ల కవిత, ఎదుళ్ల సునీత, విజయలక్ష్మి, శోభ ,అనిత, అండాలు, ధనలక్ష్మి, నీలిమ, సరిత, భాగ్యమ్మ, సైదమ్మ,, పద్మ,, నాగమణి, సైదమ్మ, అరుణ, రజిత, అనిత, సునీత, రేణుక, కౌసల్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆరు అబద్దాలు... 66 మోసాలు చేస్తున్న కాంగ్రెస్

**కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బహిరంగ సభ.**

**సభ ఏర్పాట్లను ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించిన తోకల శ్రీనివాస్‌రెడ్డి.**



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండకట్టేందుకు బీజేపీ ఉద్యమిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డిసెంబర్ 7న జరిగే బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చడం లేదన్నారు. కేవలం మాటలు చెబుతూ కాలయాపన చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆరు అబద్దాలు... 66 మోసాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బహిరంగ సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలిరానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## కోదాడ,హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తాం...




**కోదాడ:డిసెంబర్06 (క్రైమ్ మిర్రర్) :** కోదాడ,హుజూర్నగర్ నియోజకవర్గాల ప్రజలే మా కుటుంబ సభ్యులని ఈ రెండు నియోజకవర్గాల అభివృద్ధి మా ముందు ఉన్న కర్తవ్యం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ నియోజకవర్గం లోని చిలుకూరులో 300 కోట్లతో నిర్మించ తలపెట్టిన అంతర్జాతీయ స్థాయి సమీకృత పాఠశాల భవనానికి శంకుస్థాపనలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ,శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ లు పాల్గొన్నారు.కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు మండల కేంద్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 300 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సమీకృత ఇంగ్లీష్ మీడియం పాఠశాల భవనానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా మరియు బి.సి సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్,స్థానిక శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంత పేదఎస్.సి , ఎస్.టి, బి.సి,మైనారిటీ లతో పాటు ఇ. బి.సి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న సంకల్పంతోటే ఇక్కడ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన సమీకృత పాఠశాల నెలకొల్పుతున్నట్లు ఆయన అన్నారు.ఇంగ్లీష్ మీడియంలో ప్రారంభించ నున్న ఈ పాఠశాలలో 2,500 మందికి అవకాశం ఉంటుందన్నారు.ఇంగ్లీష్ మీడియం విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు ప్రపంచం స్థాయిలో పోటీ పరీక్షలు సులభతరమౌతాయాన్నారు.

ఈ ప్రాంత విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించదానికి కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పుతున్న అంతర్జాతీయ స్థాయి పాఠశాలలు దోహద పడుతాయాన్నారు. అనంతరం కోవాడ పట్టణంలోని బస్సు డిపో ని మంత్రులు పరిశీలించారు. అనంతరం కోదాడ మండలంలోని కాపుగల్లు గ్రామంలో కాపుగల్లు నుండి రెడ్లకుంట బీటీ రోడ్డుకి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు,మాజీ శాసనసభ్యుడు వేనేపల్లి చందర్ రావు, మాజీ డిసిసిబి చైర్మన్ పాండు రంగారావు,పి.సి.సి నాయకుడు లక్ష్మీ నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుమాటి వరప్రసాద్రెడ్డి, తొండపు సతీష్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వాలంబనకు ఇందిరా మహిళా శక్తి పథకం

### మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**పట్టణ పేదరిక నిర్మూలనకు ఇందిరా మహిళల పథకం**

**స్వయం సహాయక సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం చేయూత**

**ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి... ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం**



**కోదాడ న్యూస్ డిసెంబర్ 06, ( క్రైమ్ మిర్రర్ ) :** స్వయం సహాయక సంఘాలు ఇందిరా మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అక్షర సమవాహన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాంటీన్ ఆమె ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం పేరుతో మహిళలు ఉపాధి పొందేందుకు రుణాలు అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందించే రుణ సదుపాయంతో మహిళలు ఆర్థిక స్వలంబన సాధించాలన్నారు. మహిళా సంక్షేమంతోనే సమాజం మొత్తం సంక్షేమంగా ఉంటుందన్నారు. అక్షర సమబావన సంఘం ఈ క్యాంటీన్ సమర్థవంతంగా నడిపి సంఘం సభ్యులు ఉపాధి పొందాలన్నారు ఈ సందర్భంగా సంభావన సంఘం మహిళలు ఎమ్మెల్యేను సన్మానించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ , టి పి సి సి డెలిగేటి సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, పిడి రేణుక, స్థానిక కౌన్సిలర్ షఫీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**జీతాలు రావడం లేదని ఎమ్మెల్యే కు వినతి పత్రం**

**జీతాలు పెంచాలంటూ ఆర్పీలు ఎమ్మెల్యే కు వినతి పత్రం**

గత ఆరు నెలల నుండి జీతాలు రావడం లేదని, వచ్చిన జీతాలు సరిపోవడం లేదని జీతాలు పెంచాలని ఎమ్మెల్యే పద్మావతీ కి ఆర్పీ లు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వము తో మాట్లాడి జీతాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కే పర్వీన్, ధనలక్ష్మి, చంద్రిక, మాధవి ప్రమీల గిరిజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలి



కోదాడ న్యూస్ డిసెంబర్ 06, ( క్రైమ్ మిర్రర్ ): కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో, అంబేద్కర్ వర్ధంతిడాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ నియోజకవర్గం అధ్యక్షుడు పడిశాల రఘు అధ్యక్షతన కోదాడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా ఉన్న, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించాలని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వారు అన్నారు. ప్రతి ఒక్కరికి మాట్లాడే హక్కు అలాగే ప్రజల పక్షాన పత్రికల్లో స్వేచ్ఛగా ప్రశ్నించే హక్కును సైతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పిడమర్తి గాంధీ, పూర్ణచంద్రరావు,గంధం వెంకట్, శ్రీకాంత్ నాగరాజు, గోపాలకృష్ణ, చీమ చంద్ర శేఖర్, సత్యరాజు, గోపి, సురేష్, బుచ్చిరాములు, నజీరులు, శ్రీహరి, నరేష్, సైదులు, రవి, శ్రీకాంత్, శివ, గురునాథం, పవన్, వీరబాబు.. తదితరులు పాల్గొన్నారు



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి

**కోదాడ న్యూస్ డిసెంబర్ 06 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ పట్టణం అంబేద్కర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షుడు అన్నేపాక కోటేశ్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోదాడ మున్సిపల్ కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రవణ్ డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా బెజవాడ శిరీష శ్రవణ్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అని, పేదవర్గాల భాగ్య విధాత అని, యావత్ భరతజాతి స్ఫూర్తి ప్రదాత డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని జరుపుకోవడం చాలా గొప్ప విషయం అని , ఎందుకంటే డా.అంబేద్కర్ భారత ప్రజలందరూ సమానత్వంతో సార్వభౌమత్వంతో జీవించటానికి పోరాటాలు చేసి భారత రాజ్యాంగాన్ని రచించి భారతీయులందరూ సమానులే అని భిన్నత్వంలో ఏకత్వాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడు , సమీకరించు బోధించు పోరాడు అని మాటలు చెప్పినా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత ప్రజలందరిలో పోరాట ప్రతిమను నింపారని, అలాంటి మహనీయుడి యొక్క వర్ధంతిని భారతదేశంలో ఉన్నటువంటి దళితులే కాకుండా గిరిజనులు, బహుజనులు, మైనార్టీ వర్గాలు పేదప్రజలందరకీ రిజర్వేషన్ కల్పించడం జరిగింది. అలాగే దేశంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ స్వేఛ్ఛా సమానత్వం, సౌభ్రాతృత్వం ఇలాంటి హక్కులు కల్పించడం జరిగింది. కాబట్టి దేశంలో నివసిస్తున్న ప్రతీ ఒక్కరు కూడా అంబేద్కర్ గారి వర్ధంతిలు జయంతులు చేయడం ద్వారా ఆ మహనీయుని తలుచుకొని గొప్ప విషయాలు నేర్చుకుంటారని , అంబేద్కర్ ఆశయాలతో స్ఫూర్తి నింపుకుంటారని తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని నిర్మించి అంబేద్కర్ ఆశయసాధనలో తెలంగాణ ప్రభుత్వాన్ని ముందుకు నడిపించారని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షులు అన్నెపాక కోటేశ్వరరావు మరియు బీఆర్ఎస్ పార్టీ 20వ వార్డు ఇంచార్జ్ గంధం శ్రీను, ఉపాధ్యక్షులు కుడుముల రవి, మహిళా అధ్యక్షురాలు ముండ్లపాటి మాణిక్యం, కుడుముల ప్రవీణ్, ఏర్పుల రాము, నాగరాజు , చింత కుమార్, పంది వేణు, రాయల తరుణ్ , గోపి తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు ఎలక్ట్రికల్ వెహికల్స్ దోహదపడతాయి

**వశిష్ట మోటార్స్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతి**

**కోదాడ డిసెంబర్ 6 క్రైమ్ మిర్రర్:** ప్రజలు పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రికల్ వెహికల్స్ ను కొనుగోలు చేయాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో బైపాస్ సమీపంలో అక్కి కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వశిష్ట మోటార్స్ ఈవీ బైక్ షోరూంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఎలక్ట్రికల్ బైక్స్ కొనుగోలు చేసే వాహనదారుల కోసం ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చార్జీలను రద్దు చేసింది అన్నారు ప్రభుత్వం కల్పించిన రాయితీలను ఈవి వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాణ్యత కలిగిన ఎలక్ట్రికల్ వెహికల్స్ ను విక్రయించి వశిష్ట మోటార్స్ పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,నాయకులు చేపల భాస్కర్వశిష్ట మోటార్స్ షోరూం యజమాని అక్కి కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావి అంబేద్కర్



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వివిధ సంఘాలు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈనాటి కార్యక్రమంలో తుంగతుర్తి ఏఎంసి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో దేశాలు తిరిగిన అంబేద్కర్ అక్కడ స్థితిగతులను పరిశీలించి దేశానికి కావలసిన భారత రాజ్యాంగాన్ని అందించారని కొనియాడారు. పేదరికంలో పుట్టి వీధి దీపాల వెలుగులో ఉన్నత చదువులు చదువుకున్న అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ఎదిగారని గుర్తు చేశారు. ప్రపంచంలోని అన్ని దేశాలలో జ్ఞానానికి చిహ్నంగా అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి గౌరవిస్తున్నారని చెప్పారు. భారత రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ మూడు ప్రకారమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు జరిగిందని అన్నారు.దేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని చెప్పారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశంలో ప్రస్తుతం చట్టాలు నడుస్తున్నాయని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి,కాటపల్లి దేవకుమార్, నకరికంటి మధుసూదన్,ఆలయ కమిటీ చైర్మన్ సురికంటి చంద్రారెడ్డి ఇమ్మారెడ్డి రాజబహుదుర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లో తీసుకెళ్లే బాధ్యత యువతరానిదే...

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి...

**కూకట్ పల్లి, డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్):** అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత యువతరానిపై ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం షేర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ మనువాద%శీ%, మతోన్మాదానికి వ్యతిరేఖంగా అంబేద్కర్ తన జీవితాంతం పోరాటం చేశారని కొనియాడారు. బ్రాహ్మణ ఆధిపత్య భావజాలాన్ని ఎదురించి మహాద్ చెరువు పోరాటం చేసి ప్రజలకు త్రాగు నీరు అందించారని అన్నారు. అంబేద్కర్ ఆశయా సాధనకోసం నిరంతరం రాజ్యాంగ బద్ధమైన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, మేకల మైకల్, రఘునందన్ బాబు, బాబురావు, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని చూస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మండిపడ్డారు.ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులను వ్యతిరేకస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలకు పిలుపునివ్వగా స్థానిక పోలీసులు ముందస్తూ చర్యలలో భాగంగా శుక్రవారం మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుకుల తిరుపతి,సోషల్ మీడియా మండల ఇంచార్జి గుడివాడ శ్రీహరి,బీస్ సాంబయ్య లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్బంగా కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేత ధోరణిని అవలంబిస్తుందని ప్రజాస్వామ్యంలో ఎంత మాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యేలు మరియు పార్టీ నాయకుల ముందస్తు అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ములుగు జిల్లా వాజేడు మండలంలోని అయ్యవారిపేట గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కాపెడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఆమహనీయునికి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు బల్సుపాటి రాజు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని, అంబేద్కర్ రాకతో అణచివేతపై దిగువ కులాల పోరాట ఉద్యమాలు ప్రాంతీయ పరిధిని దాటి జాతీయస్థాయికి విస్తరించాయని, రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను అందులో చేర్చి 'భారత రాజ్యాంగ పిత' గా వెలుగొందాడని, అగ్రకులాల కుట్రలు చేదించి అందిరికీ ఓటు హక్కును కల్పించి రాజకీయ సమానత్వం సాధించాడని, స్వాతంత్ర్యానంతరం నెహ్రూ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా స్త్రీల ఆస్తి హక్కు కొరకు పోరాడారని, నేడు ప్రతి వ్యక్తికి అమ్మ జన్మనిస్తే అంబేద్కర్ రాజ్యాంగం జీవితాన్ని ప్రసాదిస్తుందని, కుల వ్యవస్థలో సామాజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడని, అందుకే ఐక్యరాజ్య సమితి అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు లేగల రవి, ప్రధాన కార్యదర్శి చిట్యాల రాకేష్, మండల కోశాధికారి కీసరి రాజు, పేట సమ్మలు, ఓంకార్, కాఫెడ్ సంస్థ మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, సంస్థ యానిమేటర్ లు కీసరి ప్రసాద్, పొడెం స్వరూప, రమాదేవి, ధర్మవరం ఎంపిపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవలలో పాల్గొన్నా శాసనసభ్యులు కాలే యాదయ్య

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి మంజూరైన సిసి రోడ్లు, డ్రైనేజీ ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న లిస్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 21 కోట్ల 41 లక్షల నిధులతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పనులు చేయడం జరిగింది, అంతేకాక కొన్ని పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అని అన్నారు,రాష్ట్రంలోనే శంకర్ పల్లి పట్టణం అగ్రగామిగా నిలుపుతానని తెలియజేశారు

## ఉన్నవారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు : రామకృష్ణారెడ్డి







బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ బీరప్ప కాలనీలో నిరుపేద కుటుంబం 30 గజాలలో ఇల్లు నిర్మాణం చేసుకుంటే ఇక్కడ ఉన్న అధికారులు ఎటువంటి విచారణ చేపట్టకుండా అక్రమంగా కడుతున్నారని అట్టి నిర్మాణాన్ని తొలగించిన అధికారులు ఎంసిఆర్ కాలనీలో అక్రమంగా 153 గజాలలో అక్రమంగా దౌర్జన్యంగా స్థానిక షాడో కార్పొరేటర్ నిర్మాణాలు చేసి వ్యాపార సముదాయాలకు అద్దెకు ఇవ్వడం జరిగిన అక్రమ నిర్మాణాలపై ఐదు నెలలుగా గతంలో ఉన్న కమిషనర్ కి ప్రస్తుత కమిషనర్ కి అడిషనల్ కలెక్టర్ కి పలు దఫాలుగా ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఉన్నవారికి ఒక న్యాయం లేనివారికి ఒక న్యాయం ఇప్పటికైనా స్పందించి వెంబడి చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాల్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో దివ్యాంగుల సమస్యలపై ఎమ్మెల్సీ కవిత కు వినతిపత్రం...



శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి దివ్యాంగుల పలు సమస్యలపై బీఆర్ఎస్. రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పింఛన్ పెంపు 2016 హక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు మండలాల్లో దివ్యాంగుల సంక్షేమ భవనాలు నిర్మించాలని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి బ్యాక్ లాంగ్ పోస్టులు అన్ని శాఖల్లో భర్తీ చేయాలని దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విధంగా శాసనమండలి సమావేశంలో దివ్యాంగుల సమస్యలపై మాట్లాడాలని కోరారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, బిఆర్ఎస్. ప్రభుత్వ హయాంలోనే దివ్యాంగుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు జరిగాయని దివ్యాంగుల సంక్షేమానికి కెసిఆర్ ఎంతగానో కృషి చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ.500ఉన్న పింఛన్ కెసిఆర్ ప్రభుత్వం రావడంతో ఎక్కడలేని విధంగా ప్రత్యేక రాష్ట్రంలో తొలుత రూ.1500,తర్వాత రూ.3,016 మూడోసారి 4,000 కు పెంచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం అధ్యక్షులు. మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ,ఫకీర్ సాబ్ హబీబ్ ,వెంకటరమణ , మధు మన్యం సాగర్, రవీందర్ రెడ్డి ,లింగమ్మ, నాగమణి, ఊర్మిళ ,ప్రవీణ్, కుమార్ ,శ్రీనివాసులు ,రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు



**నల్లగొండ క్రైమ్ మిర్రర్ :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని భాస్కర్ టాకీస్ చౌరస్తాలో మాలమహానాడు నాయకులు మహేశ్వరం కృష్ణయ్య, అభిమన్యు శ్రీనివాస్,పురం వేణుగోపాల్ లు మహనీయుడు భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బాబాసాహెబ్ ఆలోచన విధానాలను అనుసరించాలని కోరారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శుక్రవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని మండల ఆఫీసు కార్యాలయంలో అధికారులు అంబేద్కర్ ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు , ఈ సందర్భంగా ఎమ్ పీ వో మాట్లాడుతూ,భారతదేశంలోని పేద మరియు అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను గౌరవించే ముఖ్యమైన రోజు డిసెంబర్ 6వ తేదీన అని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గిరి రాజు,సుపర్ డెంట్ గోపాలకృష్ణ, ఉపాది హామీ ఏ పి వో కె.నాగభూషణం, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన పలువురు నేతలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన మాలమహానాడు నాయకులు బెల్లపు బాల శివ రాజు అన్నపూర్ణ ల వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది..పలువురు నేతలు వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** భారతదేశంలోని పేద మరియు అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ %దీ=% అంబేద్కర్‌ను గౌరవించే ముఖ్యమైన రోజు డిసెంబర్ 6వ తేదీన జరుపుకునే మహాపరినిర్వాన్ దివస్ ని స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ విద్యార్థులతో ఎమ్మెల్యే యాదయ్య కలిసి అంబెద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపశిల్పిగా ప్రసిద్ధి చెందాడు, ఇది పౌరులందరికీ వారి నేపథ్యంతో సంబంధం లేకుండా సమానత్వాన్ని నిర్ధారిస్తుంది. డా.బి.ఆర్.అంబేద్కర్ దళితుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషి చేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు.

ఈ రోజున ప్రజలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషిని మరియు భారతీయ సమాజంలో ఆయన తీసుకువచ్చిన మార్పులను స్మరించుకుంటారు. మహాపరినిర్వాన్ దివస్ అతని న్యాయం, సమానత్వం మరియు న్యాయమైన విలువలను ప్రతిబింబించే సమయం, ఇది నేటికీ భారతదేశాన్ని ప్రభావితం చేస్తుంది. అతని జీవితం గురించిన ప్రసంగం మరియు కీలకాంశాలు మరింత సమానమైన మరియు న్యాయమైన సమాజాన్ని సృష్టించడానికి అతని అంకితభావాన్ని గుర్తు చేస్తాయి.మహాపరినిర్వాన్ దివస్ అనేది భారత రాజ్యాంగ రూపశిల్పి మరియు ప్రముఖ సంఘ సంస్కర్త అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ డిసెంబర్ 6, 1956న మరణించిన రోజును సూచిస్తుంది. "మహాపరినిర్వాన్" అనే పదానికి బౌద్ధ పరంగా గొప్ప నిర్వాణం అని అర్థం , ఇది జ్ఞానోదయం పొందిన క్షణాన అని విద్యార్థులకు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మున్సిపాలిటీ చైర్మన్ సాత విజయలక్ష్మి ,పాఠశాల కరెస్పెడెంట్ సంజిత్ కుమార్ , ప్రిన్సిపాల్ స్వర్ణలత,ఉపాధ్యాయుల ఆనంద్ కుమార్,ప్రవీణ్ చారి,శ్రీకాంత్,శిరీష,అర్చన, మరియు విద్యార్థులు పాల్గొన్నారు....



## ముత్యాలమ్మ గుడికి విరాళం అందజేత

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండలం చికటీమామిడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ గుడి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ 20 వేళ రూపాయలు అందజేశారు.

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను సందర్శించిన వైద్యాధికారి మహేందర్



**వాజేడు, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ఏటూరునాగారం ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఆదేశాల మేరకు వాజేడు మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను వాజేడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి కొమరం మహేందర్ వైద్య సిబ్బందితో కలిసి శుక్రవారం సందర్శించారు. వైద్యాధికారి మహేందర్ స్టాక్ రూమ్, కిచెన్ రూమ్, హాస్టల్ లోని ప్రతి రూమ్ ను పరిశీలించి విద్యార్థులు శీతాకాలపు వ్యాధులు(ఆరోగ్యం) పట్ల అప్రమత్తంగా ఉండాలని, దగ్గు, జలుబు వచ్చిన విద్యార్థులు మాస్కులను ధరించాలని అన్నారు. అనంతరం హాస్టల్ వార్డెన్ కిరణ్ మేడి కి మాస్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, అనుష, లకం, వెల్ఫేర్ ఏఎన్ఎం, టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** గత 12 సంవత్సరాల నుండి పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకపోవడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపట్టారు.సుప్రీంకోర్టు జీవో ప్రకారం ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఇస్తూ అందరినీ రెగ్యులరైజేషన్ చేయాలని కోరుచు అనేకమార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోకపోవడంతో సమగ్ర శిక్ష రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రిలే నిరాహార దీక్షకు వెళ్లడం జరిగిందని ప్రభుత్వం స్పందించకపోతే డిసెంబర్ 9వ తారీకు నుండి జిల్లా స్థాయిలో జరిగే నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలియజేశారు.ఈనాటి కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష నూతనకల్ సమగ్ర శిక్ష ఉద్యోగులు కనకం రవీందర్ జానకి రాములు వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని భారతీయ జనతా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జెడి కుమార్ ఆధ్వర్యంలో మీర్పేట్ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా సత్కరించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పెండ్యాల నరసింహ ఫోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిలు గాజుల మధు కోడూరు సోమేశ్వర్ కార్పొరేటర్ చెవ్వా శ్రవణ్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి యాదగిరి యాదవ్ గోలి శ్రీనివాస్ రెడ్డి శ్రీలత, రఘు ప్రమోద్ బెల్లంకొండ నాగరాజు రమేష్ తరచర్ల పాల్గొన్నారు.

# అటవీకి నిప్పు... పర్యావరణానికి ముప్పు

### అటవీ శాఖ సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్




**వాజేడు, వెంకటాపురం(నూగురు), క్రైమ్ మిర్రర్ న్యూస్:** ములుగు జిల్లా వెంకటాపురం మండలకేంద్రంలోని ఫారెస్ట్ గెస్ట్ హౌస్ నందు అటవీ శాఖ కాళేశ్వరం ఏరియా సీసీఎఫ్ ప్రభాకర్, ములుగు జిల్లా డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లు అటవీశాఖ వెంకటాపురం రేంజ్(డివిజన్) పరిధిలోని సిబ్బందితో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారులు సీసీఎఫ్ ప్రభాకర్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లు మాట్లాడుతూ వెంకటాపురం రేంజ్(డివిజన్) పరిధిలోగల అటవీ ప్రాంతంలో మంటలు అంటుకుని ప్రతి సంవత్సరం చాలా మేరకు అటవీకి, వన్యప్రాణులకు నష్టం వాటిల్లుతుందని, అటవీకి నిప్పు... పర్యావరణానికి ముప్పు అని, కావున ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో భాగంగా మంటలు అంటుకోకుండా చర్యలు చేపట్టాలని, గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అటవీలో మంటలు ఏర్పడడం వల్ల కలిగే నష్టాలను తెలియజేయాలని అన్నారు. అలాగే ఉద్దేశపూర్వకంగా నిప్పు పెట్టేవారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని, వెంకటాపురం రేంజ్(డివిజన్) పరిధిలోని స్టాఫ్(సిబ్బంది) అందరూ నివారణ చర్యల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాజేడు, వెంకటాపురం ఎఫ్ఏసి ఎఫ్ఆర్ఓ చంద్రమౌళి, దూలాపురం ఐసి ఎఫ్ఆర్ఓ బాలకృష్ణ, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్వర్తి గ్రామంలో దొంగతనం.

**4 మాసాల బంగారం, 30 వేలు , 25 తులాల వెండి అపహారణ.**

**- ఊరి చివర ఉన్నవాళ్లు కెమెరా లు పెట్టుకోవాలి అని సిఐ సూచన.**



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** గురువారం అనగా తేదీ 5-12-2024 రోజు మద్య రాత్రి గుర్తు తెలియని దొంగలు ఎల్వర్తి గ్రామంలో గల తమ్మాలి రామ లక్ష్మయ్య అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం చేశారు.వాళ్ళ కుటుంబం ఆసుపత్రి నిమిత్తమై ఇంటికి తాళం వేసి శంకర్ పల్లి వచ్చి , చికిత్స తరువాత ఊరికి వెళ్ళి చూడగా తలుపులు తెరిచి ఉండటం చూసి ఇంట్లో బీరువా కూడా పగలగొట్టి ఉండటంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శంకర్ పల్లి పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.అపహారణకు గురైన వివరాలు సుమారు 25 తులాల వెండి గొలుసులు, 30,000 వేల నగదు మరియు 4 మాసాల బంగారు నగలు పోయినట్లుగా ఫిర్యాదు చేశారు.క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ టీం, సిసిఎస్ అధికారులు నేర స్థలాన్ని పరిశీలించినారు.తొందరలోనే నిందితులను పట్టుకుంటామని సీఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సిఐతోపాటు క్రైమ్ ఎస్ఐ సత్యనారాయణ కూడా పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేసిన తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు.

**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు చైర్మన్ శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు వడ్డెర ఎస్టీ సాధనకై ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకట్రావు ని వారి క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన తెలంగాణ వడ్డెర నవ్య తెగ గత 44 సంవత్సరాలుగా ఎస్టీ డిమాండ్ కోసం పోరాడుతున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు ఇస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. గతంలో జరిగిన తెలంగాణ మంత్రి వర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కులాన్ని ఎస్టిలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు ఓర్సు సైదులు, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు గుంజా గురవయ్య, అశ్వాపురం మండలం అధ్యక్షులు దేరంగుల వెంకన్న, బూర్గంపాడు మండలం అధ్యక్షుడు తమ్మిశెట్టి ఏసు పాదం మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్.: బిఆర్ఎస్ నేత దిండిగల



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్):** భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ భీం రావు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పురస్కరించుకొని శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్, బిఆర్ఎస్ శ్రేణులు పూలమాలవేసి ఘన నివాళులుఅర్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్అని, దేశానికి వారందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తిని కొడియాడారు. కార్యక్రమంలోసీనియర్ నాయకుడు సిలువేరి సత్యనారాయణ, బి ఆర్ ఎస్ వి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్.రాజు, జిల్లా మహిళా ఇన్చార్జ్ సింధు తపస్వి, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, అబ్దుల్ జబ్బర్, గిన్నారపు రాజేష్, వంగ సునీల్, శ్రీకాంత్, సాతల హరికృష్ణ, రాచపల్లి శీను, తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆదూరి రవి, కడకంచి వీరస్వామి, నారపాక వసంతరావు, మైనార్టీ నాయకులు చాంద్ పాషా,ఎస్కే సర్దార్, లలిత్ కుమార్ పాసి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొక్కు సరిత,మండలం ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కె ఘాజి, మునిగంటి శివ, రాజశేఖర్, సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, పూదూరి లక్ష్మీనారాయణ, సర్వేష్ , బజార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# పోలీసుశాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం: ఎస్పీ రోహిత్ రాజు

## 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్ ):** పోలీసు శాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐ ఎం ఏ ఫంక్షన్ హాలులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హాజరయ్యారు. ముందుగా ఎస్పీ శాంతి కపోతాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. వరదలు సంభవించినపుడు, ఎన్నికల సమయంలో మరియు రోజువారీ విధులలో హోంగార్డ్ ఆఫీసర్స్ అంకిత భావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో ఎన్నికల బందోబస్తులో అప్పగించిన భాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని వారికి సూచించారు. హోంగార్డ్స్ ఆఫీసర్స్ యొక్క సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. త్వరలో పదవి విరమణ చెందుతున్న 9 మంది హోంగార్డ్స్ ఆఫీసర్స్కు ఈ సందర్భంగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 6 గురికి ప్రశంస పత్రాలను అందజేశారు. హోమ్గార్డ్స్ రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి వారితో కలిసి ఎస్పీ ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సీఐలు సంజీవ్ కుమార్,కరుణాకర్,రమేష్, శివప్రసాద్,సురేష్,టి. కరుణాకర్, ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు హోమ్ గార్డ్స్ ఇంచార్జి ఆర్ఐ నరసింహారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఆపరేషన్స్ ఆర్ఐ రవి మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పి

**అనేక కోణాల్లో సమాజాన్ని మార్చిన మానవతావాది**

**అంబేద్కర్ వర్ధంతి స్పెషల్ స్టోరీ మీనంపల్లి కిషన్ రావు సీనియర్ జర్నలిస్టు**



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 06 : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గారు భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు, అనేక కోణాల్లో సమాజాన్ని మార్చిన మానవతావాది. ఆయన చేసిన పోరాటం కేవలం రాజకీయానికి మాత్రమే పరిమితం కాలేదు, అదొక సుదీర్ఘజీవన యాత్ర, తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన యజ్ఞం ఆ మహనీయునిది. సామాన్యులను బానిసలుగా చేసి రాజ్యాలు ఏర్పరచుకొని అనేకులు ఛత్రపతులయ్యారని చరిత్ర చెబుతోంది. కానీ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆ చరిత్రకు భిన్నంగా మానవత్వం, కరుణ, మైత్రి అనే అస్త్రాలు వాడి బానిసల్ని మనుష్యులను చేసి మహానుభావుడు అయ్యాడు, నవభారత నిర్మాణం చేసి యుగ పురుషుడయ్యాడు. గొప్ప విద్య, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో పి హెచ్ డి చేసి కూడా, కొలంబియా, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాల్లో చదివినా, తన స్వదేశంలో మాత్రం గుక్కెడు మంచినీళ్లు చేతికి ఇచ్చే మనిషి లేని అవమానవీయ సంస్కృతి. అంటరానితనం అనే పెనుభూతం వల్ల కనీస హక్కులు లేకుండా అపమానితుడుగా, అవహేళనకు, చిదరింపులకు బలి కావడం ఎంత కష్టమైన అనుభూతో మనం ఊహించగలమా..? ఆ కష్టాలను ఆయన ఒంటరిగా భరించి, తన ఆవేదనను ఆత్మవిశ్వాసంగా మార్చుకున్నాడు. ఈ దేశంలో కులవాదులకు, నిమ్నవర్గాలకు మధ్య వంతెన నిర్మించ జూసాడు. అంటారాని వారు అనే నింద ఇటు వైపు అమానవీయులు అనే నింద అటు వైపు లేకుండా బ్రిడ్జికట్టి ఈ కులవాదులు కట్టుకున్న కుచిత గోడలు బద్దలు కొట్టాడు అంబెద్కర్. ఆయన తన జీవితాన్ని ఎన్నడూ నిందించలేదు ఏనాడు కోపంతో రగిలిపోలేదు. అసమానతల కంచెలను కూల్చడానికి, పేదల కోసం ఓ నూతన మార్గాన్ని సృష్టించాడు. బుద్ధుడు, అశోకుడు, మహాత్మ పూలే, కబీర్ దాస్ తార్కిక ఆలోచనల నుండి "నేను హిందువుగా పుట్టాను, కానీ హిందువుగా చావను" అనే ఆయన మాటలు మనందరికీ స్పూర్తి కల్పించాలి. ఆ వాక్యం ద్వేషానికి దిక్సుచికాదు, విముక్తికి మార్గం. కరుణ, మైత్రి, ప్రేమ, సోదరభావం వైపు వెలుగు మార్గం చూపించాడు అంబెద్కర్. ఆయన చేత రచింపబడ్డ భారత రాజ్యాంగం కేవలం నిబంధనల సమాహారం కాదు అది రక్తం చుక్కలు చిందకుండా జరిగిన పెను విప్లవం. అందరూ సమానంగా జీవించగల సమసమాజం, ప్రబుద్ధ భారత్ నిర్మాణానికి రాజ్యాంగం కీలకమైన ఆయుధం. "రాజకీయ ప్రజాస్వామ్యం కొనసాగాలంటే సామాజిక ప్రజాస్వామ్యం అంతర్లీనంగా ఉండి తీరాలన్నా" ఆయన మాటలు మనల ఆలోచింపజేస్తాయి. సామాజిక సమానత్వం లేకుండా ప్రజాస్వామ్యం నిలవదని ఆయన బలంగా విశ్వసించాడు. మరోలా చెప్పాలంటే బహుజన్ సమాజ్ నిర్మాణం లేకుండా బహుజన రాజ్యం సిద్ధించదు అని ఆయన సూచన కదా. అంబేద్కర్ గారి జీవితం కేవలం సామాజిక, ఆర్థిక, రాజకీయ ఉద్యమానికి సంబంధించినది మాత్రమే కాదు, అది మానవతకు సంబంధించినది. కష్టాన్ని మౌనంగా భరించమని చెప్పేవాడు కాదు, కష్టాన్ని ఎదిరించమని, దాన్ని జయించమని చెప్పే నాయకుడు బాబాసాహెబ్. స్త్రీల భాగస్వాయం లేకుండా దేశం పురోగమించదని, సమాజంలో స్త్రీ స్థితి ప్రరిస్థితి బట్టే సమాజానికి గొప్పదనం గౌరవం వస్తుందని జోస్యం చెప్పిన దార్శనికత బాబాసాహెబ్ అంబేద్కర్ గారిది..ఈ రోజు, ఆ మహనీయడికి అంజలిఘటించడం కంటే, మనందరి జీవితాల్లో ఆయన బోధనలను అమలు పరచే సంకల్పం తీసుకోవాలి కదా!?. ప్రతి అన్యాయాన్ని ఎదిరించాలి కదా!?. అంబేద్కర్ మహత్తరమైన ఆలోచనలు మన ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా ఉండాలి.

**ఇట్లు**

**మీజి**

**మీనంపల్లి కిషన్ రావు**

**సామాజిక కార్యకర్త**

**మాజి ఎంపిటిసి**

# భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఅభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా, బ్రహ్మణ వెల్లెంల ప్రాజెక్ట్, మెడికల్ కళాశాల ప్రారంభ కార్యక్రమం, హెలిప్యాడ్, సభా ప్రాంగణం, దామరచర్ల థర్మల్ విద్యుత్ పరిశీలించనున్నారని అందరికి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా బందోబస్తుగా ఐజిడిఐజిలతో పాటు, ఐదుగురు ఎస్పీలు, పదిమంది అడిషనల్ ఎస్పీలు, ఇరవై అయిదు మంది డీఎస్పీలు, డెబై అయిదు మంది సిఐలు, నూటడెబై మంది యస్ఐలతో పాటు, 2500 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు, భద్రతా ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. మెడికల్ కళాశాల ప్రారంభ అనంతరం, పబ్లిక్ మీటింగ్ కి వచ్చే క్రమంలో, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మార్గదర్శకాలు, పార్కింగ్ స్థలాలు, విఐపిలు వచ్చే మార్గాలు, ప్రవేశ మార్గాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రత్యేక ప్రాంతాలు గుర్తింపునకు అనుగుణంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. అనంతరం బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండి, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని పక్కాగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ లలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలన్నారు. సభ పూర్తి అయ్యేవరకు పటిష్ఠ భద్రత కల్పించాలని ఆయన ఆదేశించారు.

## నెక్నాంపూర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ



గండిపేట్(క్రైం మిర్రర్): భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం మణికొండ మున్సిపాలిటీ నెక్నాంపూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ముఖ్య అతిథిగా హజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర దారి, ఆర్థికవేత, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనంపై అలుపెరుగని పోరు చేసిన భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మారావు, కుంభగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, మొహమ్మద్, సుమన్, ప్రవీణ్, కృపాకర్, మోనేష్, యాదయ్య, నాగయ్య, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ నివాసి కళాభిమాని గోపాల్ తాను పాడిన పాటతో అందరిని ఆకట్టుకోని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రమాదవశాత్తు ముడో అంతస్తు నుండి జారీ పడి కూలీ మృతి....

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : ప్రమాదవశాత్తు ముడో అంతస్తు నుండి జారీ పడి కూలీ మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిక్ నగర్ రోడ్డు నెంబర్ 11 వద్ద ప్లాట్ నెంబర్1066, 1067 బిల్డింగ్ కన్స్ట్రక్షన్ గత కొద్ది రోజులుగా నిర్మాణం జరుగుతున్నది. ఈ నెల 6వ తేదీన ఉదయం 8:30 గంటలకు కూలీ పని కొరకు వచ్చిన కూలీ దుర్జాన్ మకాన్ (32) నిర్మాణం జరుగుతున్న బిల్డింగ్లోని మూడవ అంతస్తులో ప్లాస్టరింగ్ చేస్తుండగా ఉదయం 11 గంటల సమయంలో ప్రమాదవశాత్తు గొడ పై నుండి కాలు జారీ కిందపడటం జరిగింది. దీంతో అతని తలకు తీవ్ర గాయం కావడంతో అతన్ని చికిత్స నిమిత్తం సమీప దవాఖానాకు తరలించారు. డ్యూటీ డాక్టర్ పరీక్షలు నిర్వహించి చనిపోయినట్లు నిర్ధారించింది. దీంతో అతని భార్య అస్మిత సృజన్ సన్వాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

వెంకటాపురం (నూగురు),క్రైమ్ మిర్రర్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటాపురం మండలం కాంగ్రెస్ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశంలో అన్ని సామాజిక వర్గాలకు సమానంగా హక్కులు కల్పించిన గొప్ప మహనీయుడని,అలాంటి వారి జయంతులు,వర్ధంతులు నిర్వహించుకోవాలని, వారి ఆశయ సాధనకై యువత ముందుండాలని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెం సాయి, సుందరావు మస్టర్,రావుల నరేంద్ర,కిరణ్, హరికృష్ణ ఆదినారాయణ,అబ్బురం,భూషణం,యలం సాయి, రఘు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**వెంకటాపురం (నూగురు),క్రైమ్ మిర్రర్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకటాపురం మండలం కాంగ్రెస్ ప్రెసిడెంట్ సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి భారతదేశంలో అన్ని సామాజిక వర్గాలకు సమానంగా హక్కులు కల్పించిన గొప్ప మహనీయుడని,అలాంటి వారి జయంతులు, వర్ధంతులు నిర్వహించుకోవాలని, వారి ఆశయ సాధనకై యువత ముందుండాలని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెం సాయి, సుందరావు మస్టర్,రావుల నరేంద్ర,కిరణ్, హరికృష్ణ ఆదినారాయణ,అబ్బురం భూషణం,యలం సాయి, రఘు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల మద్దతుతో ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాడుదాం : కొలను శంకర్ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన సరూర్నగర్ స్టేడియంలో జరిగే పోరు సభను విజయవంతం చేయడం కోసం వేలాదిగా తరలి రావాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 66 మోసాలను ప్రజలకు తెలియజెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందు ద్రోహిగా నిలబెట్టి ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాడుదామని తెలిపారు.

## వైభవంగా శివమాల స్వాముల ఇరుముడి

**మోతె(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని కోడలి గ్రామంలోని శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శివమాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో గురుస్వాములు,వేద పండితులు స్వాములకు భక్తి శ్రద్ధలతో ఇరుముళ్ల కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో స్వాముల నృత్యాలు,ఆట పాటలు ఆకట్టుకున్నాయి. శ్రీశైల యాత్ర సందర్భంగా స్వాముల కుటుంబ సభ్యులు, బందువులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. స్వాములకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం స్వాములు ఇరుములతో శ్రీశైలం కు బయలుదేరారు. ఈనాటి కార్యక్రమంలో శివ స్వాములు మారుపెల్లి బిక్షం,లింగయ్య పాల్వాయి వెంకన్న చిరంజీవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 శనివారం 7-12-2024

# పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత...

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 06 (క్రైమ్ మిర్రర్):** జిల్లా బాలల సంరక్షణ యూనిట్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్, ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ కి నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 06 : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ల బుచ్చంద్ర మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన కులాలు జనాభా దామాషా రిజర్వేషన్ ఫలాలు పొందాలని కలలు కన్నాడని తెలిపారు. కింది స్థాయి వరకు రిజర్వేషన్ ఫలాలు అమలు జరగాలని కోరుకున్నాడని చెప్పారు. అందరికీ సామాజిక న్యాయం జరగాలని కోరుకున్న మహోన్నత వ్యక్తి త్యాగశీలి అయిన ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రకుల పేదల కోసం పోరాటం చేసిన ఏకైక సామాజిక నీతి సూర్యుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్కి జోహారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కార్యదర్శి గంధగల ప్రసాద్ మాదిగ,గౌరవ అధ్యక్షులు వీరన్న మాదిగ,జిల్లా సహాయ కార్యదర్శి సాయిలు మాదిగ, మండల జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ మాదిగ, బిఎస్పి నర్సాపూర్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, సీర్గాపూర్ మండల కన్వీనర్ నవీన్ మాదిగ, కృష్ణ మాదిగ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామారెడ్డి జిల్లాలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన





**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ జూపల్లి కృష్ణారావు శనివారం కామారెడ్డి జిల్లాలోని జుక్కల్,ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కె.మదన్ మోహన్ రావుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**పర్యటన వివరాలు ఇలా:** శనివారం ఉదయం 8.30 గంటలకు మద్నూర్ మండల కేంద్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.అనంతరం మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11 గంటలకు జుక్కల్ నియోజకవర్గం లోని కౌలాస్ కోటను సందర్శిస్తారు,మధ్యాహ్నం 12.15 గంటలకు నిజాంసాగర్ ప్రాజెక్ట్,మధ్యాహ్నం 1.15 గంటలకు లింగంపేటలో నాగన్న బావిని,మధ్యాహ్నం 3.20 గంటలకు నాగిరెడ్డిపేట మండలం తాండూర్ గ్రామంలో త్రిలింగరామేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు.సాయంత్రం 4 గంటలకు పోచారం ప్రాజెక్ట్ ను సందర్శిస్తారని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్: టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి

**గండిపేట్(క్రైం మిర్రర్):** అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదగిరి, కౌన్సిలర్ దుర్గేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## కల్వకుంట్ల కవితను కలిసిన మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు..



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అధ్యక్షతన శుక్రవారం కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమెతో సమావేశమై చర్చించారు. పార్టీ బలోపేతం, నాయకులు, కార్యకర్తలను కలుపుకుంటూ ముందుకు సాగాలని ఆమె సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో కుంబగళ్ల ధనరాజ్, మహిళ అధ్యక్షురాలు రూపారెడ్డి, ఉపేంద్రనాథ్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, మాల్యాద్రినాయుడు, మాలాల కిరణ్, కీర్తిలతాగౌడ్, విజయలక్ష్మి, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, దిలీప్, ఆరిఫ్ మొహమ్మద్, రామసుబ్బారెడ్డి, ప్రవీణ్, సుమాన్, కృపాకర్, రఫీక్, టైగర్, రేఖ, సుజాత, మంజు, భాను, మర్య, మోనేశ్, తిరుపతి, అశోక్, రవి, సాగర్ తదితరులున్నారు.

## చెత్తచెదారాలు, వ్యర్థాలను తొలగించి శుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నాం

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలకు ఇబ్బందులు లేకుండా పేరుకుపోయిన చెత్తచెదారాలు, వ్యర్థాలను తొలగించి శుభ్రత కార్యక్రమాలను చేపడుతున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పీరంచెరువులో ఫ్లోటింగ్ డేబ్రిస్ తోలగించుట, 2వ డివిజన్‌లో బతుకమ్మ కుంట, హైదర్షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందికి ఆయన పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాండు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## సమ సమాజ నిర్మాణ దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి



**చౌటుప్పల్,డిసెంబర్ 06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షుడు మాధ రమేష్, మున్సిపల్ అధ్యక్షుడు కత్తుల పరమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు నియోజవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్,సీనియర్ నాయకుడు మస్కు నరసింహ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగించి, ప్రతి ఒక్కరికీ సమానత్వం,సౌభ్రాతృత్వం,రిజర్వేషన్లు కల్పనకు రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలనే తలంపుతో రాజ్యాంగాన్ని రూపొందించాడన్నారు.సమాజంలో సామాజిక అసమానతలు రూపుమాపితేనే అభివృద్ధి పథంలో పయనిస్తామని నమ్మి ఆనాడే రాజ్యాంగంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిచ్చిన అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షుడు మస్కు ఉదయ్,మున్సిపాలిటీ వైస్ ప్రెసిడెంట్ కత్తుల నరసింహ,మండల కార్యదర్శి సుక్కబుగ్గ రాములు, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి వీరమల్ల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ భీమ్‌రావు అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను రాజేంద్రనగర్‌లో ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ధనంజయ్, నాయకులు, కార్యకర్తలు, కుల సంఘాలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# టీడబ్ల్యూజేఎఫ్ ముమ్మాటికీ జర్నలిస్టుల పక్షమే

## పాత్రికేయ సంఘాలు పాలకుల పక్షమైతే ప్రమాదకరం
## జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం
## విజయవంతంగా పాతబస్తీలో సభ్యత్వ నమోదు



హైదరాబాద్ (క్రైమ్ మిర్రర్): జర్నలిస్టు సంఘాలు జర్నలిస్టుల పక్షమే ఉండాలి తప్ప పాలకుల పక్షం ఉండకూడదని, అలా ఉంటే ప్రమాదకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తమ సంఘం ముమ్మాటికి జర్నలిస్టుల పక్షమే అని, జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతుందని అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత బస్తీ హరిబౌలిలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. హెచ్యుజె అధ్యక్షులు అరుణ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మామిడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా మారిందని, ఒకవైపు యాజమాన్యాలు, మరోవైపు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు మూలిగే నక్క మీద తాటిపండు పడినట్టు ఉందని కోర్టు తీర్పుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని, జీవో 239 సమీక్ష కోసం కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలతో పాటు అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు తదితర సమస్యలపై త్వరలో పోరాటం చేస్తుందని మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు జరుగుతుందని, జర్నలిస్టులందరూ సభ్యులుగా చేరాలని ఆయన కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ కుల,మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఏకం కావాలని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, అన్ని జిల్లాల్లో వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ లో సభ్యులుగా చేరి సమస్యలపై జరిగే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు చలువాది విజయానందరావు, కోశాధికారి ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజశేఖర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు సర్వేశ్వర్ రావు, సదాశివం రమేష్, బుర్రగల్ల కాలెబ్, పెంద్యాల లక్ష్మణ్, వెంకటస్వామి, బ్రహ్మయ్య, రఫీ, ముత్యాలు, సూర్యం, సాదత్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులను భయపెట్టలేరు

### బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుకోళ్ల నాగరాజు

గండిపేట్(క్రైం మిర్రర్): అక్రమంగా అరెస్టులు చేసి బీఆర్ఎస్ నాయకులను భయపెట్టలేరని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుకోళ్ల నాగరాజు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం దురదృష్టకరమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న రావుకోళ్ల నాగరాజును శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్ష పార్టీ మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టులు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. సమస్యలపై పోరాడే వారిని ప్రశ్నించే గొంతులను నిర్భంధించడం కాంగ్రెస్ పార్టీకి అలవటుగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనకు ప్రజలు అతి త్వరలో చరమగీతం పాడే రోజులు తొందర్లోనే ఉందని అన్నారు.



## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్ర నగర్ సర్కిల్లోని బాబుల్ రెడ్డి నగర్ లో బిసి, ఎస్సి ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర మాజీ డిజిపి గోపినాథ్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి నేడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి సూచించారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, బాబు జగజీవనరామ్, మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శం ప్రాయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కే. హరినాథ్, మహిళా అధ్యక్షురాలు కే. సుజాత, ప్రధాన కార్యదర్శి మాలతి, ప్రియాంక, ఏబ్నేజర్, పి. మాధవి సలహాదారులు జ్ఞానేశ్వర్, నాయకులు గుంటి సురేష్, పి. కృష్ణ, సైషిండే, ప్రసాద్ లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి




క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: భారత స్వతంత్ర సమరయోధుడు,రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా..శుక్రవారం స్థానిక వై జంక్షన్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ దళిత సంఘం నాయకులు 35వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూర రామకృష్ణ (ఆర్కే) రాష్ట్ర ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు చింతలచెరువు మురళి, మంద శ్రీనివాస్, పోలేపల్లి శ్రీనివాస్, శివమణి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వంశీచందర్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు: మహమ్మద్ బాబా..



మాడ్గుల డిసెంబర్ 06 ( క్రైమ్ మిర్రర్): మాడ్గుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన పాత బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ బాబా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, సి డబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్ల వంశీచందర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలువగా మాజీ ఎమ్మెల్యే వంశీచందర్ రెడ్డి నూతన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ బాబా ను శాలువాతో సత్కరించి అభినందించారు.

## వేగంగా వచ్చిన లారీ చెట్లల్లోకి దూసుకువెళ్లింది




గండిపేట్(క్రైం మిర్రర్): ఓ లారీ అతివేగంగా వచ్చి ఆదుపు చేయడంలో నిర్లక్ష్యం చేయడంతో చెట్ల పొదల్లోకి దూసుకుపోయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గచ్చిబౌలి నుంచి శంషాబాద్ వైపు ఓ టస్కర్ లారీ ఏపి13ఎక్స్9782 వేగంగా వెళ్తుంది. ఈ క్రమంలో అదుపు చేయబోయే పక్కనే ఉన్న చెట్లపొదల్లోకి దూసుకువెళ్లింది. ఈ సంఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలైయ్యాయని తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణం అని పోలీసులు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణ తార



బిచ్కుంద క్రైమ్ మిర్రర్ న్యూస్: కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణ తార శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అరుణ తార మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత,స్వతంత్ర సమర యోధులు,దళిత బలహీన వర్గాల వికాసానికి తోటుపడిన మహానేత అని,ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా సెక్రెటరీ విష్ణు,మండల అధ్యక్షులు మల్లికార్జున్ దేశాయ్,జనరల్ సెక్రెటరీ జాదవ్ పండరి,కార్యవర్గ సభ్యులు మల్లు దేశాయ్,లక్ష్మణ్ చారి,కల్లాలి బాలు,గణపతి మహరాజ్,భాజపా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

### రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్థంతి కార్యక్రమాలు.



గండిపేట్(క్రైం మిర్రర్): యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోని వారి అడుగుజాడల్లో నడవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కుఱ్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవ కమిటి అధ్యక్షుడు పచ్చ నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం, కోశాధికారి రగడంపల్లి శ్రావణ్‌ల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ వర్ధంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిధిగా హాజరై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలను గుర్తు చేసుకోని కోనియాడారు. మహనీయులను ఈ దేశం ఎన్నటికి మరచిపోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి చైర్మన్ కె.స్వామిగౌడ్, కార్పొరేటర్లు పోడుగు అర్చన జయప్రకాష్, తోకల శ్రీనివాస్‌రెడ్డి, సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, కోరని బాల్‌రాజ్, కోరని దయానంద్, మాజీ ఆధ్యక్షులు పలుగుచెరువు మహేష్, బిజెపి నాయకులు వై శ్రీధర్,పంబాల రాజు, మంత్రి చంద్రశేఖర్, జోగి రవి, టి.ఆర్.శ్రీరాములు, గోల్కొండ రాజుకుమార్, ధనుంజయ్, రఘు యాదవ్,మంగళారం శ్రీనివాస్, ప్రీతంరాజ్, వి.నవీన్, శంకర్‌రావుమాదిగ, పచ్చ శ్రీనివాస్, పోయిల మోహన్‌రావు, ఎడ్లకాడి చంద్రశేఖర్, బర్ల సుమన్, గౌతమ్, జనార్ధన్, సుధీర్, సంజీవ, ప్రసాద్, బీజేపీ నాయకులు వై.శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నేతలు తదితర పాల్గొన్నారు.



## గ్రామ ప్రజలు ఇంటి పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి:సెక్రటరీ భాస్కర్



పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామపంచాయతీ సెక్రటరీ భాస్కర్ మాట్లాడుతూ....రాంపూర్ గ్రామ ప్రజలు ఇంటి పన్నులు(ఇంటి టాక్స్)ను చెల్లించి,గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని,మంచినీటిని వృధా చేయకుండా ప్రజలు ఇంటి నాళ్ళలకు వాల్ లను పెట్టుకోవాలని నీటిని వృధా చెయ్యొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ కృష్ణ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశానికి ఎంతో గోప్ప సేవలు చేసిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి




గండిపేట్(క్రైం మిర్రర్): భారత దేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు ఎంతో గోప్పవని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూళన కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదట కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని తెలిపారు. దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడని కోనియాడారు. ఆయన ఆశయ సాధనకు, లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మహనుభావుడిని స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయసాధన కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వై శ్రీధర్, నాయకులు, కార్యకర్తలున్నారు.

# శంకర్ పల్లి మేఘ హాస్పిటల్ లో వైద్యం వికటించి పేషెంట్ కు ప్రమాద స్థాయిలో అస్వాస్థ .....






**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో గల మేఘ హాస్పిటల్ లో వైద్యం వికటించి ఒక పేషెంట్ కు ప్రమాద స్థాయిలో అస్వాస్తత జరిగిందని పేషెంట్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ శంకర్ పల్లి మండలానికి సంబంధించిన టంగుటూర్ గ్రామానికి చెందిన కొత్త కురుమ లక్ష్మమ్మ శంకర్పల్లి మండల కేంద్రంలో గల మేఘ హాస్పిటల్లో 18వ తారీకు నవంబర్ నాడు చేరి తనకు ఉన్నటువంటి అనారోగ్య సమస్యలైనటువంటి, గర్భసంచికి సంబంధించిన వ్యాధి, మరియుమూత్రపిండాలకు సంబంధించిన వ్యాధి,గురించి మేఘ హాస్పిటల్ డాక్టర్లకు తెలుపగా డాక్టర్ చైతన్య రెడ్డి, కేర్ హాస్పిటల్ కు సంబంధించిన డాక్టర్ కళ్యాణ్ వర్మ స్పెషలిస్ట్ , వాళ్ల సహాయక డాక్టర్ అయినటువంటి అభిషేక్, నవంబర్ 20వ తారీఖున ఆపరేషన్ చేసినారు. తదనంతరం పేషెంట్ లక్ష్మమ్మను అబ్జర్వేషన్ లో ఉంచి డిసెంబర్ రెండవ తారీకు నాడు వాళ్లను డిశ్చార్జ్ చేసినారు. కానీ పేషెంట్ కు సంబంధించి ప్రతి రెండు రోజులకు ఒకసారి వచ్చి డ్రెస్సింగ్ చేసుకోవాల్సిందిగా డాక్టర్ తెలిపారు. పేషెంట్ లక్ష్మమ్మ ప్రతి రెండు రోజులకు ఒకసారి డ్రెస్సింగ్ చేసుకుంటూ ఉండగా, డిసెంబర్ ఆరవ తారీఖు నాడు అస్వాస్థకు గురై ఆపరేషన్ చేసుకున్నటువంటి మేఘ హాస్పిటల్ లో చేరితే మేఘ హాస్పిటల్ కి సంబంధించిన యాజమాన్యం చేతులు ఎత్తేసి పేషెంట్ లక్ష్మమ్మను ఉస్మానియా హాస్టల్ కు పంపించడం జరిగింది. ఇట్టి విషయంపై బంధువులు మెగా హాస్పిటల్ వద్ద యాజమాన్యానికి నిలదీయగా వాళ్లు సమాధానం చెప్పడానికిసిద్ధంగా లేరని వాళ్ళు తెలిపారు. వాళ్ల కుటుంబ సభ్యులలో ఒకరైనటువంటి కే శ్రీనివాస్ శంకర్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శంకర్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదును స్వీకరించి గురించి పేషెంట్ కు సంబంధించి విచారణ జరిపించి తదుపరి విచారణకు ఆదేశించారు. అదేవిధంగా పేషెంట్ లక్ష్మమ్మ కు సంబంధించిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గతంలో కూడా ఈ మేఘ హాస్పిటల్ కు ఎన్నో ఇలాంటి ఆరోపణలు జరిగాయని కానీ మాకు తెలవకుండా ఈ హాస్పిటల్కు రావడం మా దురదృష్టమని వాళ్ళు తెలిపారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఇప్పుడు మాకు ఐపీఎల్ గురించి తెలిసింది జిల్లాలోని వైద్యాధికారులు ఈ మేఘ హాస్పిటల్కు సంబంధించి విచారణ చేసి ఆ యొక్క హాస్పిటల్ యజమాన్యంపైచర్యలు తీసుకోవాల్సిందిగా వాళ్లు కోరారు.



## సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** స్థానిక మండల వనరుల కేంద్రం (%వీ=జ%) దగ్గర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ కమిటీ పిలుపుమేరకు మండల విద్యాధికారికి శుక్రవారం రిలే మరియు సమ్మె నోటీసు ఇచ్చారు.ఇందులో భాగంగా రిలే నిరాహార దీక్ష మొదటి రోజు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా చండూరు మండల సమగ్ర శిక్షా ఉద్యోగుల అధ్యక్షుడు సాయిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పటి పిసిసి అధ్యక్ష హోదాలో సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, అది తక్షణం వీలుకాని పక్షంలో వెంటనే పే స్కేల్ అమలు చేస్తామని, అప్పటి మా హనుమకొండ దీక్ష శిబిరానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు.మరి ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నప్పటికీ ఏ హామీ కూడా నెరవేరలేదని వెంటనే ఇచ్చిన హామీని నెరవేర్చాలని, దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రవికుమార్ నాగభూషణ చారి సాయిలు,సైదులు, మహేష్, స్వామి, మంగతాయమ్మ, జ్యోతి,వరలక్ష్మి అరుణ జెనిత, ఉమాదేవి పాల్గొన్నారు.

## చెవిటి వెంకన్న యాదవ్ ను కలిసిన రెడ్డిగూడెం కాంగ్రెస్ నాయకులు



మద్దిరాల క్రైమ్ మిర్రర్ రైతు కమిషన్ సభ్యుడు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ శుక్రవారం నాడు రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు. చెవిటి వెంకన్న యాదవ్ ను రైతు కమిషన్ సభ్యునిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బర్పటి ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య, నల్లారి సందీప్ రావు, దుగ్యాల కిషన్ రావు పాల్గొన్నారు

## నెర్మటలో పెద్ద మనుషుల జోక్యం తగ్గించాలంటున్న ప్రజలు

**చండూరు,క్రైమ్ మిర్రర్:** చండూరు మండలంలోని నెర్మట గ్రామానికి చెందిన కొంత మంది పెద్ద మనుషుల తీరు మితి మీరి పోతుందని ఊరిలో జరిగే పంచాయతీల్లో వారి జోక్యాన్ని పోలీసులు తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు. తమ సమస్యలు ఎవరితో చెప్పుకుందామన్న వెళ్లిన కొద్దీ గంటలలోనే వారిని కుడా భయభ్రాంతులకు గురి చేస్తూ తమవైపు తిప్పుకుని వారు కుడా తమ సమస్యను వినకుండా చేస్తూ గ్రామంలో సమస్యలు సృష్టిస్తూ కొందరు పెద్దమనుషుల్లా చెలామణి అవుతున్నారని ప్రజలు అంటున్నారు. అలాగేగత కొంతకాలంగా చదువుల నిమిత్తం గ్రూప్స్, ఉన్నత విద్యా హైదరాబాదులో చదువుతున్న విద్యార్థులను కూడా గ్రామ సమస్యల్లో వారి పేర్లను చేర్చి కేసులలో ఇరికించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రజలు వాపోతున్నట్లు సమాచారం.అలాగే మహిళలను కూడా చేయని తప్పులకు వారిని బాధ్యులను చేస్తూ పోలీస్ స్టేషన్ పిటిషన్ లో పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తూ తమ పంతం నెగ్గించుకుంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది అన్యాయమని ప్రశ్నిస్తే భూ తగాదాలు, హద్దు రాళ్లను పీకటం, బాట సమస్యలు సృష్టించటం,నీరు పోకుండా ఆపడం వంటివి సృష్టిస్తారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూతగాదాలలో రాజీ పడిన కేసులు లోక్ అదాలత్ కోర్టు కేసులను కూడ రాజీ కాకుండా చేసి మొదటికి తీసుకొస్తున్నారని అంటున్నారు. ఇప్పకైనా పోలీసులు పెద్ద మనిషుల ఆగడాలపై దృష్టి సారించాలని నెర్మట ప్రజలు కోరుతున్నారు.




## డా బి ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా కొవ్వొత్తులతో నివాళులు



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ మహా నీయుని విగ్రహానికి శుక్ర వారం సాయంత్రం నాంపల్లి మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాంపల్లి మాల మహానాడు అధ్యక్షులు గొల్ల బోయిన వెంకటయ్య, త్రివేణి సంగం సొసైటీ అధ్యక్షులు ఈద శేఖర్, సిపిఐ సీనియర్ నాయకులు గిరి స్వామి, దేవరకొండ సివిల్ కోర్ట్ న్యాయవాది కోరే శ్రీనివాసులు, కోరే జయరాం పెరుమాళ్ల మారయ్య, పెరుమాళ్ల రాంబాబు, భూత మల్లయ్య, కోరే దేవయ్య, మేకల యాదయ్య, కామళ్ళ బాబు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.



## కేకే రోటి పాయింట్ ప్రారంభించిన బండి రమేష్



క్రైమ్ మిర్రర్, కూకట్‌పల్లి : అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన కేకే రోటి చపాతి సెంటర్ ను కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ప్రారంభించారు. సెంటర్ నిర్వాహకుడు, డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనకయ్య ముదిరాజ్ ను అభినందించారు. పీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, రాష్ట్ర నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, విఠల్ రెడ్డి, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ మొయినొద్దీన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుంకన్న, ఆదిరెడ్డి, జమీర్, రవి ముదిరాజ్, మహిళా నాయకురాలు రేష్మలు రోటి సెంటర్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ప్రజల ఆదరాభిమానాలతో కనకయ్య ముదిరాజ్ రోటి సెంటర్ విజయవంతం కావాలని నేతలు ఆకాంక్షించారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.